జర్నలిస్టులకు అండగా ఉంటా

సిద్దిపేట అర్బన్ మీడియా కార్యాలయంలో మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

గణనాథుడిని దర్శించుకుంటున్న మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు

సిద్దిపేట కలెక్టరేట్,సెప్టెంబర్14: జర్నలిస్టులకు ఎప్పుడూ అండగా ఉంటానని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేట అర్బన్ ప్రెస్‌క్లబ్ కార్యాలయాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. అనంతరం కార్యాలయంలో పూజా కార్యక్రమంలో పాల్గొని అర్బన్ కమిటీ సభ్యులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్బన్ ప్రెస్‌క్లబ్ కార్యాలయాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు, కౌన్సిలరు సంపత్‌రెడ్డి, సిద్దిపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రంగాచారి, ఆయా పత్రికల స్టాఫర్లు కత్తుల శ్రీనివాస్‌రెడ్డి, రాజిరెడ్డి, అరుణ్‌కుమార్, సంజీవ్‌రెడ్డి, రంగధాంపల్లి శ్రీనివాస్ అర్బన్ కమిటీ జర్నలిస్టులు పాల్గొన్నారు.

గణనాథులను దర్శించుకున్న హరీశ్‌రావు

సిద్దిపేట పట్టణంలో గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పలు వార్డుల్లో ఏర్పాటు చేసిన గణనాథులను మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు శనివారం దర్శించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

పీఆర్టీయూతోనే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం

ఎన్నికైన పీఆర్టీయూ సంఘం అధ్యక్ష, కార్యదర్శులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

జగదేవపూర్ సెప్టెంబర్14: పీఆర్టీయూతోనే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారమవుతాయని ఆసంఘం జిల్లా అధ్యక్షుడు శశిధర్‌శర్మ అన్నారు. శనివారం మండల కార్యాలయంలో పీఆర్టీయూ మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా వరుసగా మూడోసారి గొల్లపల్లికి చెందిన చిలుకూరి వెంకట్‌రామ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బీజీవెంకటాపూర్ పాఠశాల ఉపాధ్యాయుడు రాత్లావత్ బొద్దు నాయక్, అసోసియేట్ అధ్యక్షుడిగా నగేశ్, ఉపాధ్యక్షుడిగా భగవాన్‌రెడ్డి, మహిళా ఉపాధ్యక్షురాలిగా అనురాధ, కార్యదర్శిగా రంజిత్‌కుమార్, మహిళా కార్యదర్శులుగా విజయలక్ష్మి, గోపికళ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, పీఆర్టీయూ రాష్ట్ర నాయకులు జైపాల్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, ఎంఈవో ఉదయభాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

దుబ్బాకలో పద్మశాలీ కుల సంఘం ఎన్నికలు

దుబ్బాక పద్మశాలీ కుల సంఘం అధ్యక్షుడిగా గెలుపొందిన గాలయ్య

దుబ్బాక, సెప్టెంబర్14: దుబ్బాక పట్టణంలో పద్మశాలీ కుల సంఘం ఎన్నికలు జరిగాయి. శనివారం స్థానిక మార్కండేయ దేవాలయంలో కుల సంఘం అధ్యక్షుడితో పాటు కార్యవర్గ సభ్యులను ఓటింగ్ ద్వారా (పోలింగ్) ఎన్నుకున్నారు. మొత్తం 798 మంది ఓటర్లకు 644 మంది ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఇందులో ఏడు చెల్లని ఓట్లు ఉన్నాయి. కుల సంఘం అధ్యక్ష పదవికి జిందం గాలయ్య (గాలిపటం గుర్తు), గాజుల తిరుపతి(కొబ్బరి కాయ గుర్తు) పోటీపడ్డారు. గాజుల తిరుపతికి 187 ఓట్లు పోల్వగా, జిందం గాలయ్య కు 450 ఓట్లు వచ్చాయి. తిరుపతిపై గాలయ్య 263 ఓట్లతో భారీ విజయం సాధించారు. ప్రధాన కార్యదర్శిగా బింగి రమేశ్, సంయుక్త కార్యదర్శిగా సామలేటి అర్జున్, కోశాధికారిగా గురుచరణ్ ఎన్నికయ్యారు.

లబ్ధిదారులకు గ్యాస్ సబ్సిడీ పత్రాలు పంపిణీ

హుస్నాబాద్‌లో గ్యాస్ సబ్సిడీ పత్రాలు అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత

హుస్నాబాద్, సెప్టెంబర్ 14: హుస్నాబాద్ పట్టణంలోని పలు రేషన్ దుకాణాల్లో లబ్ధిదారులకు గ్యాస్ సబ్సిడీ పత్రాలను మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లబ్ధిదారులు ప్రభుత్వం కల్పిస్తున్న గ్యాస్ సబ్సిడీని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ అనితా రెడ్డి, కౌన్సిలర్లు హరీశ్, పెరుక భాగ్యారెడ్డి, గోవిందు రవి, కోమటి స్వర్ణలత, పున్న లావణ్యసది, దొడ్డి శ్రీనివాస్, మహిళా సంఘం నాయకురాలు పరకాల పద్మ పాల్గొన్నారు.

స్కూల్ గేమ్స్ నిర్వహణకు ఆర్థికసాయం

దుబ్బాకలో స్కూల్ గేమ్స్ నిర్వహణ కోసం రూ.1.20 లక్షల సహాయాన్ని అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు రజినీకాంత్‌రెడ్డి

దుబ్బాక,సెప్టెంబర్14: ఈ నెల 27 నుంచి 29 వరకు నిర్వహించనున్న స్కూల్ గేమ్స్‌కు కావాల్సిన ఆర్థికసాయాన్ని శనివారం బీఆర్ఎస్ నాయకుడు కోమటిరెడ్డి రజినీకాంత్‌రెడ్డి అందజేశారు. దుబ్బాకలో మండల స్థాయి స్కూల్ గేమ్స్ పోటీల సందర్భంగా విద్యార్థులకు భోజనం, బహుమతులు, వసతి తదితర వాటికోసం రూ1.20 లక్షలసాయాన్ని ఎంఈవో ప్రభుదాస్‌కు అందజేశారు. ఇందుకు ఎంఈవోతోపాటు మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

కమ్యూనిస్టుల త్యాగం చిరస్మరణీయం

గౌరవెల్లిలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవంలో పాల్గొన్న పవన్, సీపీఐ నాయకులు

అక్కన్నపేట, సెప్టెంబర్ 14: అమరులైన కమ్యూనిస్టుల త్యాగం చిరస్మరణీయమని సీపీ ఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ కొనియాడారు. శనివారం సీపీఐ ఆధ్వర్యంలో మండలంలోని గౌరవెల్లిలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 76 వార్షికోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సాయుధ పోరాటంలో అమరులైన గ్రామానికి చెందిన వేముల నర్సింహులు, చీకట్ల ముత్తయ్య, జంగపల్లి సాయిలు స్థూపాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆపార్టీ మండల కార్యదర్శి కొమ్ముల భాస్కర్, నాయకులు జాగీరు సత్యనారాయణ, ఎడల వనేశ్, జనార్దన్, మాడిశెట్టి శ్రీధర్, మధు, శ్రీనివాస్, సుదర్శనాచారి, రాజు, పద్మ, సుధాకర్, మెండయ్య, తిరుపతి, రాజయ్య, క్రాంతికుమార్, సహదేవ్, శ్రీను, రవి, భిక్షపతి, కుమార్ పాల్గొన్నారు.

దేవాలయంలో హోమం, అన్నదానం

హుస్నాబాద్, సెప్టెంబర్ 14: హుస్నాబాద్ పట్టణంలోని దాసాంజనేయ స్వామి ఆలయంలో శనివారం గణపతి హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ రజితావెంకట్ దంపతులు, వైస్‌చైర్‌పర్సన్ అయిలేని అనితా శ్రీనివాస్‌రెడ్డి దంపతులు పాల్గొని పూజలు చేశారు. అనంతరం అన్నదానం చేశారు. కోఆప్షన్ సభ్యుడు అయిలేని శంకర్‌రెడ్డి, పచ్చిమట్ల రవీందర్‌గౌడ్, కొమురవెల్లి రాహుల్, రవీందర్ సతీసమేతంగా హోమంతో పాటు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

హుస్నాబాద్ దాసాంజనేయ ఆలయంలో జరిగిన హోమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత తదితరులు

వాడవాడలా పూజలందుకుంటున్న గణనాథులు



కొండపాక(కుకునూరుపల్లి): కుంకుమార్చన పూజలు చేస్తున్న మహిళలు



చేర్యాల: అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

హుస్నాబాద్‌టౌన్, సెప్టెంబర్ 14: మైక్ లేదు కానీ మండపంలో స్వామివారి భక్తిపాటలు వినిపిస్తారు... ఆరోగ్యాన్ని దెబ్బతీసే ప్రసాదాలు లేవు.... ఆరోగ్యానికి మేలుచేసే పండ్లు, మొలకలతో కూడిన ప్రసాదాలు స్వామివారికి సమర్పిస్తారు... ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటూ ఆరోగ్య గణపతికి శ్రీకారం చుట్టారు. ఇదంతా హుస్నాబాద్ ఎల్లమ్మచెరువు కట్టపై ఏర్పాటు చేసిన ఆరోగ్యగణపతి నవరాత్రి ఉత్సవాల విశిష్టత.. మార్నింగ్ వాకర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆరోగ్య గణపతికి శనివారం ప్రత్యేక పూజలు చేశారు.

దుబ్బాకలో...

దుబ్బాక, సెప్టెంబర్14: దుబ్బాక పట్టణంలో పలు యువజన సంఘాల ఆధ్వర్యంలో వినాయక నిమజ్జనోత్సవం నిర్వహించారు.ఈవెంట్స్ యూత్ ఆధ్వర్యంలో వినాయక శోభాయాత్ర నిర్వహించి శనివారం వినాయక ప్రతిమను స్థానిక పెద్ద చెరువులో నిమజ్జనం చేశారు.

సాయికేపీఆర్‌నగర్‌లో అన్నదానం

చేర్యాల, సెప్టెంబర్14: చేర్యాల పట్టణంలోని సాయికేపీఆర్ నగర్‌లో ఏర్పాటు చేసిన గణేశ్ మండపం వద్ద అన్నదానం చేశారు. మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

నెంటూర్‌లో ముగ్గుల పోటీలు

వర్గల్, సెప్టెంబర్14: మండలంలోని నెంటూర్ రాక్‌స్టార్‌యూత్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ముహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. గెలుపుపొందిన విజేతలకు యూత్ సభ్యులు మహేశ్, శ్రీను, వెంకట్ ,ప్రదీప్, నగేశ్, వంశీ, వినోద్, సాయి, సుబ్బు,హర్షవర్ధన్ బహుమతులు అందజేశారు.

ఘనంగా కుంకుమార్చన

కొండపాక(కుకునూరుపల్లి), సెప్టెంబర్ 14 : కుకునూరుపల్లి మండల కేంద్రంలో శివానంద కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద శనివారం మహిళలు కుంకుమార్చన పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఆర్‌జీఎస్ స్టేట్ కౌన్సిల్ సభ్యురాలు కోల సద్గుణారవీందర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

ప్రశాంతగా నిర్వహించాలి

కొమురవెల్లి, సెప్టెంబర్ 14 : గ్రామల్లో ఆదివారం జరిగే వినాయక నిమజ్జనాలు ప్రశాంతంగా నిర్వహించాలని కొమురవెల్లి ఎస్సై రాజు అన్నారు. భక్తి శ్రద్ధలతో నిమజ్జనాలు చేయాలని, డీజేలకు అనుమతి లేదన్నారు.

బస్వాపూర్‌లో అన్నదానం

కోహెడ, సెప్టెంబర్ 14: మండలంలోని బస్వాపూర్‌లో నెలకొల్పిన గణేశ్ మండపం వద్ద శ్రీ చత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ సభ్యులు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో అనంతరం గణపతి పాల్గొన్నారు.

హుస్నాబాద్‌టౌన్: ఎల్లమ్మచెరువు కట్టపై ఏర్పాటుచేసిన ఆరోగ్యగణపతి మండపంలో భక్తులు

కోహెడ: అన్నదాన శిబిరంలో భోజనం చేస్తున్న భక్తులు

డయాబెటిక్ స్క్రీనింగ్ క్యాంపు

బెజ్జంకి, సెప్టెంబర్ 14: మండలంలోని గుగ్గిళ్లలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిక్ స్క్రీనింగ్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు డయాబెటిక్ పరీక్షలు చేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు నారోజు శంకరాచారి, సభ్యులు నారెడ్డి సుదర్శన్‌రెడ్డి, కొండ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి చేయూత

మిరుదొడ్డి, సెప్టెంబర్ 14 : మిరుదొడ్డి టౌన్‌లో ఇటీవల ఎర్రోళ్ల మల్లయ్య మృతి చెందాడు. శనివారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు తోట కమలాకర్‌రెడ్డి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి బియ్యంతో పాటు రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మిరుదొడ్డి టౌన్ అధ్యక్షుడు ధర్మారం బాబు, నాయకులు మల్లయ్య, కిష్టయ్య, దుర్గయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

మిరుదొడ్డిలో మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న తోట కమలాకర్‌రెడ్డి

తిప్పారంలో ఒకరి ఆత్మహత్య

కొండపాక(కుకునూరుపల్లి), సెప్టెంబర్ 14 : మద్యం తాగొద్దన్నందుకు ఓ వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన కుకునూరుపల్లి మండలం తిప్పారంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పోట్ళ రమేశ్ (40) శుక్రవారం రాత్రి మద్యం తాగి ఇంటికి రావడంతో అతని భార్య పోచవ్వ రోజూ మద్యం తాగి వస్తే ఇల్లు ఎట్లా గడవాలి, మద్యం బంద్ చేయాలని మందలించింది. దీంతో పడక గదిలోకి వెళ్లిన రమేశ్ ఇంట్లో దూలానికి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. చాలా సేపటి వరకు భర్త బయటికి రాకపోవడంతో ఇంట్లోకి వెళ్లి చూసే సరికి దూలానికి ఉరివేసుకున్నాడు. దగ్గరికి వెళ్లి చూసే సరికి అప్పటికే మృతిచెందాడు. మృతుడి భార్య పోచవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

మిరుదొడ్డి: మోతెలో సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న మాజీ సర్పంచ్ శ్రీనివాస్

గజ్వేల్: సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న మాజీ సర్పంచ్ చంద్రమోహన్‌రెడ్డి

మిరుదొడ్డి, సెప్టెంబర్ 14 : మండలంలోని అందె గ్రామానికి చెందిన బాధితుడు వీరమల్లు వెంకటేశానికి రూ.25,500, అక్బర్‌పేట-భూంపల్లి మండలంలోని మోతె గ్రామానికి చెందిన బాధితుడు సిద్ధమైన కనకయ్యకు రూ.24 వేల చొప్పున సీఎంఆర్ఎఫ్ చెక్కులను బీఆర్ఎస్ నాయకులు అందజేశారు. మోతె మాజీ సర్పంచ్ కాలేరు శ్రీనివాస్, పార్టీ సీనియర్ నాయకుడు సూకురి లింగం, నాయకులు రాజేశ్వర్, రంజిత్, రవి, బుచ్చులు, శ్రీనివాస్, బైరయ్య పాల్గొన్నారు.

శ్రీగిరిపల్లిలో..

గజ్వేల్, సెప్టెంబర్ 14: మండలంలోని శ్రీగిరిపల్లికి చెందిన అన్నబోయిన వెంకటేశ్‌కు శనివారం గ్రామ మాజీ సర్పంచ్ చెరుకు చంద్రమోహన్‌రెడ్డి సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. కార్యక్రమంలో కుమార్‌గౌడ్, రవీందర్‌రెడ్డి, పొట్ట యాదగిరి, కన్నయాదవ్, స్వామి, గణేశ్, లచ్చయ్య, బాబు, మహేందర్, కుమార్ పాల్గొన్నారు.

నిరుపేదల పక్షపాతి సీతారాం ఏచూరి

సీపీఎం మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి

మద్దూరు(ధూళిమిట్ట), సెప్టెంబర్14: పేదల సమస్యలపై సీతారాం ఏచూరి నిరంతరం పోరాటాలు చేశారని సీపీఎం మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి అన్నారు. శనివారం మద్దూరు మండల కేంద్రంలోని తాజ్ మహల్ గార్డెన్‌లో సీపీఎం ఆధ్వర్యంలో నారదాసు కనకయ్య అధ్యక్షతన సీతారాం ఏచూరి సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారాం ఏచూరి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. నాయకులు మల్లారెడ్డి, ఎల్లయ్య, రమేశ్, నర్సయ్య, రాజయ్య, పరశురాములు, కిష్టయ్య, సిద్దులు, కనకరాజు, యాదగిరి పాల్గొన్నారు.

ఏచూరి మరణం తీరనిలోటు

గజ్వేల్, సెప్టెంబర్ 14: సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం తీరనిలోటని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సందబోచిన ఎల్లయ్య, టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వలి అహ్మద్, రాష్ట్ర నాయకుడు సత్యనారాయణ అన్నారు. గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన సంతాప సభలో వారు మాట్లాడారు. ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశం, ఆవాజ్, సీఐటీయూ నాయకులు రంగారెడ్డి, వెంకటచారి, రాజు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

మద్దూరులో సీతారాం ఏచూరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

హరీశ్‌రావుపై అభిమానాన్ని చాటుకున్న దంపతులు

సిద్దిపేట కలెక్టరేట్,సెప్టెంబర్14: మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావుపై సిద్దిపేట పట్టణానికి చెందిన ప్రవీణ్ రాధా దంపతులు ప్రత్యేక అభిమానాన్ని చాటుకున్నారు. దారాలతో తయారు చేసిన చిత్రపటాన్ని శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హరీశ్‌రావుకు అందజేశారు. ఈ చిత్రపటాన్ని చూసి హరీశ్‌రావు మంత్రముగ్ధుడయ్యారు.

ఉత్తమ టీచర్‌గా బాలకిషన్

చేర్యాల, సెప్టెంబర్14: సిద్దిపేట జిల్లా కేంద్రంలో ప్రైవేట్ పాఠశాలల ఆధ్వర్యంలో శనివారం జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు నుంచి చేర్యాల పట్టణంలోని పంచతంత్ర పాఠశాల ఉపాధ్యాయుడు బాలకిషన్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలను సన్మానించారు.

బస్సు సేవలు పునః ప్రారంభం

చేర్యాల, సెప్టెంబర్14: సీపీఎం పోరాటాల ఫలితంగానే చుంచనకోట-వీరన్నపేట గ్రామాల మధ్య ఆర్టీసీ బస్సు సేవలు పునః ప్రారంభమైనట్లు ఆపార్టీ మండల కమిటీ సభ్యుడు గొర్రె శ్రీనివాస్ అన్నారు. శనివారం ఉదయం వీరన్నపేట నుంచి ఆర్టీసీ బస్సు సేవలను ప్రారంభించారు. కార్యక్రమంలో చుంచనకోట గ్రామ కార్యదర్శి పండుగ యాదగిరి, నాయకులు బొడిగం నర్సిరెడ్డి, కర్రె బాలరాజు, తరిగొప్పుల సిద్దులు, పాలమాకుల నర్సింహులు, అంజయ్య, యాదయ్య పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

అక్కన్నపేట, సెప్టెంబర్ 14: మండల కేంద్రానికి చెందిన ఐలవేని శ్రీనివాస్ ఇటీవల మృతి చెందాడు. శనివారం గ్రామ యూత్, గణపతి ట్రాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మృతుడి కుటుంబానికి రూ. 30 వేల నగదు ఆర్థిక సాయంగా అందజేశారు. కార్యక్రమంలో గ్రామ యూత్ నాయకులు పెసరు శ్రీకాంత్, దూలం అజయ్, కాశబోయిన రాజు, బుడిమె సురేశ్, రాజు, తిరుపతి, గణపతి ట్రాక్టర్ అసోసియేషన్ సభ్యులు లంబ మహేందర్, మొగిలి సురేశ్, జీల సంజీవ్, మిట్టపల్లి శ్రీనివాస్, భూక్యా సుధాకర్, పాల్గొన్నారు.

నిందితుడికి రిమాండ్

గజ్వేల్, సెప్టెంబర్ 14: దొంగతనానికి పాల్పడిన దొంగను పట్టుకొని రిమాండ్‌కు తరలించినట్లు అదనపు సీఐ ముత్యంరాజు తెలిపారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. మండలంలోని దిలాల్‌పూర్ గ్రామానికి చెందిన క్యాసారం సత్తవ్వ ఈనెల 9న ఇంటికి తాళం వేసి భర్తతో కలిసి ఊరికి వెళ్లిన ఆమె 11న రాత్రి ఇంటికొచ్చి చూడగా బీరువాలోని రూ.80వేల నగదు, వెండి పట్టాగొలుసులు కనిపించకపోవడంతో స్థానిక పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. వెంటనే దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు అదే గ్రామానికి చెందిన అనుమానితుడు సిరస నగండ్ల మల్లయ్యను అదుపులోకి తీసుకొచి విచారించగా తానే దొంగతనం చేసినట్లు ఒప్పుకొవడంతో అతని వద్ద నుంచి రూ.80వేల నగదు, 20 తులాల వెండి పట్టాగొలుసులను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. కేసును ఛేదించిన సిబ్బందిని ఏసీపీ పురుషోత్తంరెడ్డి అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో ఫొటోగ్రాఫర్ మృతి

రాజేందర్ (ఫైల్)

సిద్దిపేట టౌన్,సెప్టెంబర్ 14 : ఏపీలోని తిరుపతి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో సిద్దిపేటకు చెందిన ఫొటో గ్రాఫర్ బల్ల రాజేందర్ మృతి చెందాడు. పట్టణంలోని భారత్‌నగర్‌కు చెందిన ఆయన ఎంతో మందికి శిక్షణ ఇచ్చి ఫొటో గ్రాఫర్లుగా తీర్చిదిద్దారు. కొంత కాలంగా ఫొటోగ్రాఫర్ అసోసియేషన్ కార్యదర్శిగా సేవలందించారు. నిరుపేద అయిన రాజేందర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఫొటోగ్రాఫర్లు కోరారు.